సాక్షి
ప్రకాశం
శుక్రవారం : 3 : మే : 2024



జీరో కళ్యాణ్
ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక్క సీటులోనూ పోటీచేయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేడు జిల్లాలో టీడీపీ అభ్యర్థుల కోసం ప్రచారానికి రానున్నారు. - 8లో..



అబద్ధాల 'ఉగ్ర'వాదీ నిన్నెలా నమ్మేది?
పదవీ వ్యామోహంతో పరితపిస్తున్న కనిగిరి టీడీపీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి నాలుకపై అబద్ధాలు తాండవిస్తుంటాయి. - 10లో..

గరిష్ఠం/కనిష్ఠం
48/30

వాతావరణం
ఎండ తీవ్రత పెరుగుతుంది. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లది కీలకపాత్ర



శిక్షణ ఇస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె మెహతా

ఒంగోలు అర్బన్: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్లది కీలక పాత్ర అని జిల్లాకు వచ్చిన ఎన్నికల సాధారణ పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కే మెహతా అన్నారు. గురువారం స్పందన భవనంలో మైక్రో అబ్జర్వర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిబంధనలు మేరకు పోలింగ్ జరుగుతుందో లేదో పరిశీలించాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉందన్నారు. దీనిపై మైక్రో అబ్జర్వర్లు ఇచ్చే నివేదిక ఎంతో కీలకమని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించే తీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్దిష్ట సమయంలోపే మైక్రో అబ్జర్వర్‌లు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో నిర్వహించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించండి

- పోలింగ్ అధికారుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

చీమకుర్తి: అధికారులు ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పోలింగ్ అధికారులకు సూచించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో గురువారం పనిచేయాల్సిన పీవోలు, ఏపీవోలకు చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలులో ఇస్తున్న శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. సంతనూతలపాడు నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న జేసీ ఆర్.గోపాలకృష్ణ కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నికలు నిర్వహించటానికి ఇచ్చిన మూడు విడతల శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పోలింగ్ కేంద్రాల్లో తడబాటు లేకుండా పనిచేయాలన్నారు. పోలింగ్ సామగ్రిని తీసుకునేటప్పటి నుంచి ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ సిబ్బంది పాటించాల్సిన నిబంధనలను వివరించారు. శుక్రవారం నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించే ఈవీఎంకు కమీషనింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. అనంతరం శిక్షణ కేంద్రంలో పోలింగ్ అధికారులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఏఆర్‌ఓలు, పోలింగ్ సెక్టోరల్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్, జేసీ

వృద్ధులు.. భగ భగ..!

వృద్ధులు నిప్పులు చెరుగుతున్నారు. అచ్చం మండు వేసవిలో భానుడిలాగే..! వలంటీర్ల సేవలను నిలిపేసేలా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, కోర్టులో కేసులు వేయించిన టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు, పచ్చమంద,ఎల్లో మీడియాపై వృద్ధులంతా శాపనార్థాలు పెట్టారు. 'అడుగు తీసి అడుగెయ్యలేకున్నాం.. ఈళ్ల కళ్లు మండ.. వలంటీర్లు పింఛనిస్తే ఏమైంది.. నేరుగా ఇంటి దగ్గరకే వస్తున్న పింఛను ఆపారు. ఆ సచివాలయం దగ్గర ఇచ్చేదాన్నీ అడ్డుకున్నారు. మాదు పగిలే ఎండలో బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారు' అని పింఛను నగదు తీసుకునేందుకు బ్యాంకుల వద్ద బారులు తీరిన అభాగ్యులు ఆవేదన వెలిబుచ్చారు. గురువారం జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. పింఛను సొమ్ము కోసం మండుటెండలో అవ్వాతాతలు నానా అవస్థలు పడ్డారు. రెండో నెలా అవే అవస్థలు. టీడీపీ, నిమ్మగడ్డ చేసిన తప్పులను కప్పిపుచ్చేందుకు ఎల్లో మీడియా వ్యవహరిస్తున్న తీరును దుమ్మెత్తి పోస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

నారాసురపై అభాగ్యుల తిట్లదండకం

- వలంటీర్లపై పగబట్టిన పచ్చమూకల నిర్వాకంపై శాపనార్థాలు
- మలమలమాడే దుస్థితికి కారకులు నిమ్మగడ్డ, ఎల్లోమీడియాపై కన్నెర్ర
- బ్యాంకుల వద్ద బారులుదీరిన అవ్వాతాతలు
- మలి వయసులో.. మండుటెండలో అవస్థలు

90 శాతం పంపిణీ పూర్తి

జిల్లాలో మొత్తం పింఛన్లు 2,92,525 కాగా ప్రభుత్వం 87.49 కోట్లు మంజూరు చేసింది. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి 69,918 మందికి రూ.20.71 కోట్ల నగదు పింపిణీ చేశారు. గురువారం రెండో రోజు పింఛను పంపిణీ 90 శాతం పూర్తయింది. 2,22,607 మంది బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. నగదు జమ కానివారికి శుక్రవారం సచివాలయంలో నగదు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.



ఒంగోలు.. పై అంతస్తులో ఉన్న బ్యాంక్ మెట్లు ఎక్కలేక దిగలేక ఇబ్బంది పడుతూ..

ఎర్రటి ఎండలో పరిగెత్తాల్సి వచ్చింది



ఒకటో తేదీ తెల్లారకముందే వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛను ఇచ్చేవాళ్లు. వాళ్లను రానీయకుండా చేసి మమ్మల్ని వేధిస్తున్నారు. పోయిన నెల పంచాయతీ ఆఫీసుల కాడ పడిగాపులు కాశాం. ఈనెల బ్యాంకులకు ఇచ్చామంటున్నారు. మాది ఎస్ఎస్‌పీ అగ్రహారం. అక్కడ నుంచి రావటానికి బస్సులు లేవు. మా అబ్బాయి పనికిపోయి వచ్చిన తరువాత బండిమీద తీసుకొస్తే ఎండలోపడి వచ్చాను. అయినా బ్యాంకులో ఏదో పనిచేయటం లేదని మళ్లీ రమ్మన్నారు. బ్యాంకులో పింఛను పడ్డది. అది తీసుకోవటానికి ఇబ్బంది పడాల్సి వస్తోంది. చంద్రబాబు మా ముసలోళ్ల ఉసురుతగిలి పోతాడు. ఆయన పింఛను ఇచ్చినన్నాళ్లు ఇబ్బంది పెట్టాడు. ఇప్పుడు కూడా ఇబ్బందులు పెడుతున్నాడు. బాబు గెలిస్తే మళ్లా మాకు కష్టాలు తప్పవు. అందుకని మళ్లా జగనన్నే రావాలి. ఆయనకే మేమంతా ఓట్లు వేస్తాం. మాకు తెలిసిన వాళ్లందరికీ జగన్‌కి ఓట్లు వేయమని చెప్తాను.

– పాతకోట సుబ్బమ్మ, ఎస్ఎస్‌పీ అగ్రహారం, కురిచేడు మండలం

ఆరుబయట ఎండలో..



బ్యాంకుల్లో పడిన పింఛను తీసుకునేందుకు వచ్చి నానా ఇబ్బందులు పడ్డాం. ఆటోలో వచ్చేందుకు రూ.50 తీసుకున్నారు. బ్యాంకు వచ్చేసరికి చాలామంది ఉండటంతో బ్యాంకు బయట మెట్లదగ్గర చాలాసేపు కుర్చున్నా. పింఛన్ తీసుకునేసరికి ఎండ మరింత ఎక్కువ కావడంతో వెంటనే పోలేక బ్యాంకు దగ్గర కూర్చుని మళ్లీ ఆటో మాట్లాడుకుని ఇంటికిపోయా. ఈ ఎండలో ఇలా పింఛన్ కోసం తిరగడానికి కారణమైన చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది.

– బత్తుల లక్ష్మమ్మ, తిమ్మారెడ్డిపల్లె



తర్లుపాడు..ఆరుబయట మండుటెండలో..



మార్కాపురం కెనరా బ్యాంకులో పింఛన్ల కోసం క్యూలో పడిగాపులు



ఒంగోలు.. బ్యాంక్‌లో వృద్ధుల నిరీక్షణ



సింగరాయకొండలోని యూనియన్ బ్యాంకులో పర్యవేక్షిస్తున్న డీఆర్‌డీఏ పీడీ

మమ్మల్ని ఇబ్బంది పెడితే టీడీపీకి ఏమొస్తుంది



జగనన్న దయవలన ఈ ఏడాది మార్చి వరకూ ప్రతి నెల 1వ తేదీన ఉదయం 8 లోపు పింఛను తీసుకునేవాన్ని. ఏమైందో తెలీదుకానీ ఏప్రిల్ 1వ తేదీ పింఛను రాలేదు. విషయం కనుక్కుంటే వలంటీర్ల ద్వారా పింఛను ఇవ్వద్దని చంద్రబాబు కోర్టులో పిటీషన్ వేశారట. దాంతో గత నెలలో 5, 6 తేదీల్లో తీసుకున్నాను. పోనీలే ఈ నెలైనా ఇంటి దగ్గర ఇస్తారనుకుంటే బ్యాంకుల్లో వేస్తామని చెప్పారు. ఇంత ఎండలో బ్యాంకుకు వెళ్లాలంటే వృద్ధులమైన మాకెంత కష్టమో ఆలోచించండి. వచ్చే నెలైనా ఇంటి దగ్గరే వలంటీర్ ద్వారా పింఛను ఇప్పించే ఏర్పాట్లు చేయాలి.

– డి ఖాశీం, పూలసుబ్బయ్య కాలనీ, మార్కాపురం

పింఛనే ఆధారం..



నెలకు ఇస్తున్న రూ.3 వేల పింఛన్‌తోనే గడుపుతున్నా. బ్యాంక్‌కు వెళితే పుస్తకం రన్నింగ్‌లో లేదన్నారు. బ్యాంక్ మిత్ర దగ్గరకు వెళితే వేళ్లు అరిగి పోయాయి పడతం లేదన్నాడు. అక్కడ నుండి స్టేట్ బ్యాంక్ సేవా కేంద్రానికి వెళ్లాను. అక్కడ ఈ బ్యాంక్‌లో ఇవ్వనని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో మేము ఎక్కడ ఉంటే అక్కడికి ఎతుక్కుంటూ వచ్చి ఇచ్చారు. రెండు నెలల నుంచి మమ్మల్ని కార్యాలయాల చుట్టూ, బ్యాంక్‌లు చుట్టూ తిప్పించుకుంటున్నారు. ఇది చంద్రబాబు నాయుడుకు మంచి పద్ధతి కాదు. వచ్చే నెల నుంచి అయిన వలంటీర్ల చేత పింఛన్ ఇప్పించాలి.

– తంబి లక్ష్మమ్మ, కొత్తపట్నం

టీడీపీ పాలన గుర్తుకొచ్చింది..



మా లాంటి వృద్ధులకు వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ సొమ్ము అందించేవారు. ఇప్పుడు మళ్లీ టీడీపీ పాలన గుర్తొకొస్తోంది. పింఛన్ కోసం బ్యాంకులు, సచివాలయానికి రావాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వృద్ధులను ఇలా అవస్థలు పెట్టడం మంచి పద్ధతి కాదు. ఈ ఐదేళ్ల నుంచి మాకు ఇబ్బంది లేదు. ఇప్పుడు కుట్రలతో వలంటీర్లను పింఛన్ ఇవ్వకుండా ఆపడం బాధాకరం. చంద్రబాబుకు మళ్లీ గుణపాఠం చెప్పటం ఖాయం.

– రాజనాల పెదబాలగురవయ్య, నాయుడుపేట, కొనకనమిట్ల మండలం

ఈ అవస్థలు తప్పవా..



ప్రతి నెల 1వ తేదీనే ఠంచన్‌గా వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ అచ్చేవారు. ఈ సారి బ్యాంకుకు వచ్చి తీసుకోవాలన్నారు. బ్యాంక్ ఉన్న తిమ్మారెడ్డిపల్లికి మూడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. నడిచి మాలాంటి ముసలోళ్లం ఎలా వెళ్లాలి? నాకు 70 సంవత్సరాలు. ఆరోగ్యం బాగా లేదు. నడవలేని పరిస్థితి. మందులు తెచ్చుకోను కూడా చేతిలో చిల్లి గవ్వలేవు. చంద్రబాబు ముసలోళ్లపై ఇంత పగ పట్టాడు. రెండు నెలల నుంచి పింఛన్ కోసం ఇబ్బందులు తప్పటం లేదు.

– ఎలిక గువరయ్య, ఎలికవారిపల్లి, తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ, హనుమంతునిపాడు మండలం

నడవలేని దాన్ని ఎలా తెచ్చుకోవాలయ్యా..



మూడు నెలల క్రితం కిందపడి కాలువిరిగి మంచంపాలయ్యా. నడవలేని స్థితిలో ఉన్నా. నాకు వలంటీరు ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చేవాళ్లు. చంద్రబాబు నిర్వాకం వల్ల మాలాంటోళ్లకు కష్టాలు వచ్చాయి. ఈ నెలలో పింఛన్ సొమ్ము బ్యాంక్‌లో వేశారంట..బ్యాంక్కు పోలేను. నన్ను బ్యాంక్ కాడికి తీసుకుపోయేవాళ్లు లేరు. నాకేమో ఆయాసం. మందులు తీసుకుందామంటే చేతిల్లో చిల్లిగవ్వలేక అవస్థలు పడుతున్నా. మా ముసలోళ్లపై ఆ చంద్రబాబుకు ఎందుకయ్యా అంత పగ.

– దారుకుమల్లి సుబ్బమ్మ, దివ్యాంగురాలు, మద్రిపూడి

పింఛన్ కోసం ఎండకు వచ్చా..



పింఛన్ డబ్బులు బ్యాంకులో పడ్డాయని సచివాలయం సార్లు చెప్పారు. పింఛన్ కోసం ఎండలో పామూరుకు ఒక్కదాన్ని పోలేక ఇంట్లో వాళ్లను తోడు తీసుకుని బ్యాంకు వచ్చా. నాలాంటి వాళ్లు చాలా మంది ఉండటంతో చాలాసేపు నిలబడాల్సి వచ్చింది. జగనన్న పుణ్యమా అని వలంటీరు ప్రతినెలా మొదటిరోజు ఉదయాన్నే వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. ఇప్పుడు చంద్రబాబు వల్ల అని మా కష్టాలు వచ్చిపడ్డాయి. మళ్లా వలంటీర్లను పెట్టి మాకు ఇంటి దగ్గరే పింఛన్ ఇప్పించాలి.

– కణదం సుబ్బమ్మ, దూబగుంట్ల, పామూరు మండలం

నేడు కనిగిరికి సీఎం రాక



సభా స్థలి ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి

- 3 గంటలకు పామూరు బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ
- ఏర్పాట్లను పరిశీలించిన తలశిల, చెవిరెడ్డి

కనిగిరి రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం కనిగిరి రానున్నారు. స్థానిక పామూరు బస్టాండ్ సెంటర్‌లో 3 గంటలకు బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. ఈ మేరకు కనిగిరి కందుకూరు రోడ్డు సైంట్ జోసఫ్ సమీపంలో హెలిప్యాడ్ స్థలాన్ని, పామూరు బస్టాండ్ సెంటర్‌లోని సీఎం సభా ప్రాంగణ స్థలిని సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ రీజనల్ డిప్యూటీ కో ఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, డీఎస్పీ పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టణానికి నలువైపులా వాహన పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు గురించి చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, మాదాల సుబ్బారావు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అందరివాడు చెవిరెడ్డి



బజ్జీలు తింటున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పక్కన కదిరి బాబూరావు , టీజేఆర్

వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి గురువారం కనిగిరి పట్టణంలో సామాన్య వ్యక్తిలా తిరిగారు. సాదాసీదాగా బడ్డీబంకుల వద్ద నిలబడి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. అందరితో కలిసి బజ్జీలు, బొండాలు తింటూ కనిపించారు.

జగనన్న పాలనకు అండగా నిలవండి..!

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్
- చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలి

పొన్నలూరు: రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవశకం పూరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అండగా నిలవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని రాజోలుపాడు, కే అగ్రహారం, మంగినంపాడు, ఎదురువారిపాలెం, జెడ్ మేకపాడు, చెరువుకొమ్ముపాలెం, బోగనంపాడు గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పాలన వలన గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడ్డాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేదవానికి మరింత మేలు జరుగుతుందన్నారు. జగనన్న పాలనలో పేద, మధ్య తరగతి వారు సుఖంగా జీవిస్తుంటే చంద్రబాబు ఓర్వలేకపోతున్నాడని, ఆఖరికి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్ల పంపిణీలో కూడా పచ్చ బ్యాచ్‌తో కుట్రలు చేయించి ఇంటి దగ్గర పింఛన్లు అందకుండా చేశారన్నారు. చంద్రబాబు ద్వంద్వ వైఖరి, కుట్రలు, కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని, తగు సమయంలో తప్పక ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారన్నారు.

చంద్రబాబువి మోసపూరిత హామీలు...

గతంలో 600 హామీలు ఇచ్చి ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయని చంద్రబాబు, మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి రాష్ట్రంలో తిరుగుతూ మోసపూరిత హామీలు ఇస్తున్నారని మంత్రి సురేష్ అన్నారు. మోసపూరిత వాగ్దానాలు, మాయ మాటలతో టీడీపీ నాయకులు గ్రామాల్లో ఓట్ల కోసం తిరుగుతున్నారని ప్రజలు వీరి మాటలను నమ్మరన్నారు. ప్రజలు ఆలోచించి ఎవరి హయాంలో ఏమి చేశారో బేరీజు వేసుకొని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్నకు తోడుగా నిలిచి మరోసారి గెలిపించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మంత్రి సురేష్ కోరారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. తనను గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నిపాడులో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

బాబువన్నీ బూటకపు హామీలే..

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చేవన్నీ బూటకపు హామీలేనని, వాటిని నమ్మి మోసపోవద్దని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చంద్రబాబు చూస్తున్నాడన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు మండలంలోని గుండాయపాలెం, దేవరంపాడు, పాతపాడు గ్రామాల్లో గురువారం రాత్రి ఎమ్మెల్యే బాలినేని రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ చంద్రబాబు హామీలను నమ్మి టీడీపీకి ఓటేస్తే ఐదేళ్ల పాటు అన్యాయానికి గురవ్వాల్సి ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే మరో ఐదేళ్లు ఇంటికే సంక్షేమ పథకాలు, ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో చెప్పినవన్నీ కచ్చితంగా అమలు చేస్తారన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేయడమే అందుకు నిదర్శనమని చెప్పారు. ఐదేళ్ల పాటు దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి సీఎం జగన్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. అవన్నీ మళ్లీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కరోనా సమయంలో, భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో అంకితభావంతో ప్రాణాలను పణంగా పెట్టి వలంటీర్లు చేసిన సేవలు గుర్తించకుండా వారిపై చంద్రబాబు విమర్శలు చేయడంతో మనస్తాపం చెందారన్నారు. మళ్లీ అదే వ్యక్తి వలంటీర్లు జీతాలు పెంచుతామనడం విడ్డూరమన్నారు. గుండాయపాలెంలో తూర్పు భాగాన జగనన్న గృహాలు నిర్మిస్తున్నారన్నారు. రోడ్ షోలో బాలినేనిపై పూల వర్షం కురిపిస్తూ అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చుండూరి రవి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి, పొగాకు ఉత్పత్తిదారుల సంఘ చైర్మన్ వాకా బసివిరెడ్డి, ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ అయ్యల వాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చుంచు రామకృష్ణ, పేతురు, బాబులు, సుబ్బారెడ్డి, ఒంగోలు నగర నాయకులు, గుండాయపాలెం మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రచార ఖర్చులు నిబంధనల మేరకు ఉండాలి



సమావేశం నిర్వహిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులు నిబంధనల మేరకు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రకాశంభవనంలో గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకుడు అరవింద్ కుమార్‌చౌరాసియా, మయూర్ కె. మెహతాలతో కలిసి ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కొత్త బ్యాంకు ఖాతాను ప్రారంభించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఈ ఖాతా ద్వారానే ఎన్నికల ఖర్చుల వివరాలు చూపాలన్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేస్తున్న ఖర్చులను ఎన్నికల పరిశీలకులు ప్రత్యేకంగా మూడుసార్లు పరిశీలిస్తారన్నారు. ఆ ఖర్చులకు సంబంధించి రిజిస్టర్లు, బ్యాంకు ఖాతా పుస్తకాలతో ఈ నెల 4,7,10 తేదీల్లో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే వాటిని ప్రధాన పత్రికల్లో పబ్లిష్ చేయించాలన్నారు.

టీడీపీ ప్రచారంలో రేషన్‌డీలర్లు




టీడీపీ అభ్యర్థి లక్ష్మితో రేషన్ డీలర్లు హనుమంతారెడ్డి, సుబ్బారావు(వృత్తంలో ఉన్న వారు)

దర్శి: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి పలువురు టీడీపీ ప్రచారంలో పాల్గొంటున్నారు. మండలంలోని వెంకటాచలంపల్లి రేషన్ డీలర్ ఎస్ పెద్ద వెంకటసుబ్బారావు, తిమ్మాయిపాలెం రేషన్‌డీలర్ డి.హనుమంతారెడ్డి కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీని కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నాలుగు సీట్ల నుంచి పోటీ చేయాలని జనసేన నేతలు హడావుడి చేశారు. తీరా ఎన్నికల సమయం వచ్చే సరికి పరిస్థితి తలకిందులైంది. పొత్తులో భాగంగా కనీసం ఒక్క సీటైనా దక్కుతుందని ఆశపడ్డారు. వారి ఆశలు అడియాశలయ్యాయి. పొత్తు పేరుతో మొత్తం 12 సీట్లలో టీడీపీ పోటీ చేస్తోంది. దీంతో గ్లాస్ పార్టీ సేనలు దీలాపడ్డారు. టీడీపీ సైతం వీరిని పట్టించుకోకపోవడంతో మరింత నీరసించిపోయారు. స్థానికంగా ఉన్న పరిస్థితిని అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన స్పందించలేదని తెలిసింది. తాజాగా టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆయన జిల్లాకు రానున్నారు. సొంత కేడర్‌ను గాలికొదిలేసి పక్క పార్టీ వారికోసం పవన్ ప్రచారానికి వస్తుండడంపై జనసేనలు లోలోపల రగిలిపోతున్నారు.

జీరో కళ్యాణ్



- ఉమ్మడి జిల్లాలో జనసేనకు ఒక్కసీటూ దక్కని వైనం
- నాలుగు సీట్లంటూ అధినేత హడావుడి
- పొత్తు పేరుతో సేనలకు దక్కింది సున్నా
- సొంత కేడర్‌ను వదిలి టీడీపీ కోసం ప్రచారమా?
- రగిలిపోతున్న కాపులు, గ్లాసు పార్టీ నేతలు
- గెలిచే సీట్లను కూడా అడగని దైన్యంపై ఆగ్రహం
- పార్టీ నాయకురాలిపై దాడి జరిగినా పరామర్శించేందుకు టైం లేదు..

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 4 సీట్లలో పోటీ చేస్తామని జనసేన తొలుత హడావుడి చేసింది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ఒంటరిగా పోటీ చేయలేమంటూ చేతులెత్తేసి గత ఎన్నికల్లో విమర్శించిన టీడీపీతోనే పొత్తు పెట్టుకుంది. చీరాల, ఒంగోలు, దర్శి, గిద్దలూరు సీట్లు జనసేనకు కేటాయించనున్నట్లు అధినేత ఆశ చూపారు. కనీసం ఒక్క సీటు కూడా రాకపోవడంతో ఖంగుతిన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసనలకు దిగారు. ఇండిపెండెంట్‌గా పోటీకి దిగుతామని హెచ్చరికలు చేశారు. చివరికి చల్లబడ్డారు. మొత్తం మీద తెలుగుదేశం పైచేయి సాధించడం ఇష్టం లేక కొందరు నిఖార్సయిన నాయకులు, కార్యకర్తలు జనసేనకు రాజీనామా చేశారు. మరి కొందరు మింగలేక కక్కలేక అసంతృప్తితో రగిలిపోతున్నారు.

ఇప్పుడెలా సమయం కుదిరింది నాయకా...

టీడీపీతో పొత్తు పెట్టుకోకముందు కలిసి మెలిసి కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని ముందుకు నడిపిన ఒంగోలు జనసేన నాయకులు టీడీపీతో పొత్తు పెట్టుకున్న తరువాత దామచర్ల కుట్ర రాజకీయాలతో మూడు ముక్కలుగా విడిపోయారు. కొద్ది రోజుల కిందట ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణను జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ వర్గం వెంటాడి మరీ దాడి చేసింది. ఈ విషయాన్ని పార్టీ అధిష్టానానికి ఫోన్ చేసి చెబితే ఇప్పుడు పొత్తులతో బిజీగా ఉన్నాను, ఎన్నికల తరువాత కూర్చొని మాట్లాడుదాం అంటూ పవన్ కళ్యాణ్ చెప్పినట్లు ప్రచారం జరిగింది. సాక్షాత్తు పార్టీ మహిళా నాయకురాలి మీద దాడి చేసినా ఫోన్ చేసి పరామర్శించేందుకు ఆయనకు టైం దొరకలేదు. ఇప్పుడు మాత్రం తగుదునమ్మా అంటూ టీడీపీని గెలిపించమని కోరుతూ ఎన్నికల ప్రచారానికి రావడంపై కేడర్ రగిలిపోతోంది. పార్టీ రాష్ట్ర నాయకురాలి కంటే టీడీపీ నాయకుల విజయానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శిస్తున్నారు.

గెలిపించడానికి మాత్రమే కాపులు పనికొస్తారా...

జనసేనతో పొత్తు ఉన్నప్పటికీ జిల్లాలోని 8 సీట్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే పోటీ చేస్తున్నారు. కనీసం ఒక్క సీటులో కూడా కాపులకు పోటీ చేసే అవకాశం ఇవ్వలేదు. దర్శి నుంచి గతంలో నారపుశెట్టి శ్రీరాములు, నారపుశెట్టి పాపారావు గెలిచారు. అయినప్పటికీ ఈ సీటును వ్యూహాత్మకంగా కమ్మ సామాజికవర్గానికి కట్టబెట్టారు. ఇందుకోసం తెరవెనుక నారా లోకేష్ పెద్ద నాటకం పడిపారు. గరికపాటి వెంకట్, గొరంట్ల రవి కుమార్, దామచర్ల సత్య పాత్రలను ప్రవేశ పెట్టారు. ఒకవైపున ఇక్కడ నుంచి జనసేన పోటీకి దిగుతుందని ప్రచారం చేస్తూనే మరోవైపు టీడీపీ అంతర్గతంగా కుట్ర రాజకీయాలకు పాల్పడిందని కొందరు కాపు నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దర్శి నుంచి పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థి లక్ష్మికి ఇక్కడ ఎలాంటి పరిచయాలు లేవు. ఆమెను గెలిపించే బాధ్యతను పాపారావుకు అప్పగించారు. స్వయంగా గెలిచే శక్తి ఉన్న పాపారావుకు సీటు ఇవ్వకుండా లక్ష్మిని గెలిపించే బాధ్యతను మాత్రమే అప్పగించడం అంటే కాపులను అవమానించడమేనని సేనలు మండిపడుతున్నారు.

టీడీపీ చిన్న చూపుతో మనస్తాపం:

ఒంగోలు నుంచి గిద్దలూరు, యర్రగొండపాలెం వరకు జనసేన కార్యకర్తలను టీడీపీ నాయకులు అడుగడుగునా అవమానాలకు గురిచేస్తున్నారు. జెండా కూలీలుగానే పరిగణిస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. ఒంగోలులో రియాజ్‌కు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన నాయకులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని కొందరు జనసైనికులు గుర్రుగా ఉన్నారు. దామచర్ల జనార్దన్ అయితే ఏకంగా టీడీపీ కార్యాలయంలో జనసేన నాయకులతో సమావేశాలు నిర్వహిస్తుండడం ఇరుపార్టీల నాయకులకు మింగుడు పడడంలేదు. గిద్దలూరులో సాయిబాబాను మాత్రమే పట్టించుకుంటున్నారు. మిగిలిన నాయకులతో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవమానాలు జరుగుతున్న విషయాన్ని అనేక సార్లు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంపై పలువురు జనసైనికులు మనస్థాపంతో ఉన్నారు. పవన్ కళ్యాణ్‌కు ఒక సొంత పార్టీ ఉందన్న విషయాన్ని మరిచిపోయినట్లున్నాడని, ఆయన జనసేన అధ్యక్షుడిగా కంటే కూడా టీడీపీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నాడని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

మున్సిపాలిటీ స్థాయికి పరిమితం చేయడమేంటి..?

గిద్దలూరు నియోజకవర్గం నుంచి 2009లో ప్రజారాజ్యం పార్టీ గెలిచింది. దాంతో ఈసారి ఎన్నికల్లో ఇక్కడ నుంచి జనసేన పార్టీ తరఫున పోటీ చేయాలని పలువురు నాయకులు ప్రయత్నించారు. ఆమంచి స్వాములుకు సీటు ఇస్తామని పవన్ హామీ కూడా ఇచ్చారు. కానీ చివరికి వచ్చేసరికి ఈ సీటును కూడా టీడీపీ ఎగరేసుకొని పోయింది. దాంతో ఖంగుతిన్న జనసేన శ్రేణులు నిరసనలకు దిగాయి. అసంతృప్తి నాయకులు కంభంలో సభ నిర్వహించి చంద్రబాబు మీద తీవ్రమైన ఆరోపణలు చేశారు. జనసేన వెనక చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడని, ఓడిపోయే సీట్లను కట్టబెడుతూ జనసేనను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శలు గుప్పించారు. ఒంగోలులో కాపులు నిర్వహించిన సభలో కూడా ఇవే విమర్శలు చేసిన ఆమంచి గిద్దలూరు నుంచి తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. ఆమంచి చేసిన ఆరోపణలను అటు టీడీపీ కానీ, ఇటు పవన్ కళ్యాణ్ కానీ ఖండించలేదు. కానీ ఇప్పుడు వారి మధ్య రాజీ కుదిర్చినట్లు తెలుస్తోంది. రేపటి ఎన్నికల్లో గెలిచిన తరువాత జనసేనకు గిద్దలూరు మున్సిపాలిటీ నుంచి పోటీ చేసేందుకు అవకాశం ఇస్తామని ఒక లిక్కర్ వ్యాపారి ద్వారా రాజీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంటే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పనికిరాదా అంటూ కొందరు నాయకులు ప్రశ్నిస్తున్నారు. మేము పంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లుగానే మిగిలిపోవాలా అంటూ మండిపడుతున్నారు.

ఆర్ఎంపీల చికిత్స తీసుకోవద్దు

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ సురేష్‌కుమార్



డాక్టర్ సురేష్ కుమార్

ఒంగోలు టౌన్: చికిత్స కోసం ఎలాంటి విద్యార్హతలు లేని ఆర్ఎంపీ, పీఎంపీల వద్దకు వెళ్లి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌చార్జి అధికారి డాక్టర్ సురేష్ కుమార్ సూచించారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు తీసుకున్న ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాథమిక వైద్యశాలల్లో క్వాలిఫైడ్ వైద్యులను నియమించడంతో పాటుగా అన్ని రకాల వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలతో రక్త పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. రోగులకు అవసరమైన అన్నిరకాల నాణ్యమైన ఔషధాలు కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యశాలల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రైవేట్ వైద్యశాలలకు, ఆర్ఎంపీ వద్దకు వెళ్లి జేబులో డబ్బులను వృథాగా ఖర్చు చేసుకోవద్దని సూచించారు.

ఆటోడ్రైవర్ మృతి

సింగరాయకొండ: మద్యానికి బానిసై భార్య విడిచివెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న ఆటో డ్రైవర్ అనారోగ్యంతో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే...స్థానిక బైరాగిమాన్యానికి చెందిన శ్రీకాంత్ లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. తరువాత ప్రమాదం జరగడంతో రెండు కాళ్లకు గాయాలై రెండేళ్ల పాటు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందాడు. తరువాత ఆరోగ్యం మెరుగుపడటంతో ఫైనాన్స్‌లో ఆటో తీసుకొని నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మద్యానికి బానిస కావడంతో భార్య పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఒక్కడే అద్దె ఇంట్లో నివసిస్తూ మద్యం సేవించి వడదెబ్బకు మృతి చెందినట్లు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.



శ్రీకాంత్ మృతదేహం

ఎన్ని కూటములొచ్చినా
విజయం వైఎస్సార్ సీపీదే



ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): ఎన్ని కూటములొచ్చినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు. మండలంలోని మంచికలపాడు, చీమలమర్రి రెడ్డినగర్, పాటిమీదపాలెం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు వారికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ మాట్లాడుతూ అమలు కాని హామీలతో మరోసారి బూటకపు మేనిఫెస్టోతో ప్రజలను మభ్యపెట్టాలని చంద్రబాబు చూస్తున్నాడరన్నారు. చంద్రబాబును, పవన్‌కల్యాణ్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. జగనన్న చేసేదే చెప్తారని, చేయగలిగిందే ప్రకటిస్తారని స్పష్టం చేశారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ప్రజారంజక పాలనతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి హృదయంలో గుడి కట్టుకుని ఉన్నాడన్నారు. ఆ గుడిని ఎవరూ పడేయలేరని స్పష్టం చేశారు. అమలు కాని హామీలతో తయారైన టీడీపీ మేనిఫెస్టోను చూసి ఎవ్వరూ మోసపోవద్దన్నారు. ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ను గెలిపిస్తే అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తు రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు ఎంపీటీసీ అత్యాల అంకయ్య, పొన్నపల్లి నాగేశ్వరరావు, వెంకట్రావు, గుణపాటి వెంకటేశ్వరెడ్డి, నాగిరెడ్డి, జడ సుగుణరావు, రాజు, మరియదాసు, మాగులూరు ఇమ్మానేలు, సుబ్బారావు, సర్వేపల్లి విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జున

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

చీమకుర్తి రూరల్ (చీమకుర్తి): వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని సంతనూతలపాడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రపాడు, పులివారిపాలెం, నేకునంబాదు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు మేరుగు నాగార్జునకు పూలమాలలతో ఆహ్వానం పలికారు. ప్రచార కార్యక్రమంలో ముందుగా అంబేడ్కర్ నగర్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మేరుగు నాగార్జున గ్రామాల్లో పర్యటిస్తూ మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఇంటింటి ప్రచారం చేస్తూ తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వాకా సంజీవరెడ్డి, సర్పంచ్ ఏలియా, ఎంపీటీసీ వాకా అంజిరెడ్డి సుబ్బారెడ్డి, వెంకారెడ్డి, రాఘవరెడ్డి, ఓబుల్‌రెడ్డి, పాటిబండ్ల గంగయ్య, చీదర్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 160 మంది చేరిక



మంగినంపాడులో మంత్రి సురేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



రాజోలుపాడులో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సురేష్

- రాజోలుపాడు, చెన్నిపాడు, మంగినంపాడు, గ్రామాల్లో టీడీపీ నుంచి చేరికలు

పొన్నలూరు: మండలంలోని రాజోలుపాడు, చెన్నిపాడు, మంగినంపాడు గ్రామాల్లో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ మూడు గ్రామాల్లో 46 కుటుంబాలకు చెందిన 160 మంది టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారిలో రాజోలపాడు గ్రామానికి చెందిన చిన్నమాల కొండయ్య, చిన్నమాల అచ్చమ్మ, కోలా ఈశ్వరమ్మ, కోలా అంకయ్య, కోలా నాంచారమ్మ, కోలా కొండమ్మ, కోలా కాశయ్య, నెలవు కొండమ్మ, నాగరత్నమ్మ, వెంకటలక్ష్మి, మంగినంపాడు గ్రామానికి చెందిన బిరుదల రాజయ్య, బిరుదల పాపులమ్మ, బిరుదుల వందనం, బిరుదల రాజ్‌కుమార్, నరేంద్ర, యాకోబు, కిరణ్‌కుమార్, సంధ్య, చిన్ననాగులు, కేశవరం సునీల్, దీనమ్మ, ప్రసాద్, శ్యాంసన్, రేణు, చెన్నిపాడు గ్రామానికి చెందిన తన్నీరు మాల్యాద్రి, కరేటి మాల కొండయ్య, లక్ష్మి నరసింహ, తిరిపాలు, ఏడుకొండలు, శ్రీను, చిన్నన్న, కొండలరావు, దోరట్ల రమణమ్మ, మామిడి శ్రీనివాసరావు, మామిడి రామయ్య, గుత్తి కోటేష్, కాలే వెంకటేశ్వర్లు, రాపూరి లక్ష్మయ్య, రావూరి వెంకటేశ్వర్లు, రావూరి వెంకట్రావు కుటుంబ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పిల్లి మాల్యాద్రిరెడ్డి, నాలి వంశీ, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, మాల్యాద్రిరెడ్డి, గుత్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాబు మాటలు నమ్మొద్దు

దొనకొండ: చంద్రబాబునాయుడు మాటలు నమ్మొద్దని, కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తాడని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని చిన్నగుడిపాడు, పెదన్నపాలెం, నరసింహానాయునిపాలెం గ్రామాల్లో మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహించారు. తొలుత చిన్నగుడిపాడులో బూచేపల్లి కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. మహిళలు సైతం పూల వర్షం కురిపించారు. ఆలయాల్లో పూజలు చేశారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు గతంలో ఇంటికొక ఉద్యోగం ఇస్తానని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. జగనన్న ప్రభుత్వంలో ఈ ఐదేళ్లల్లో కులాలకు, మతాలకు, పార్టీలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ఆదుకున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తుంటే ఓర్వలేక చంద్రబాబు కోర్టులో కేసు వేయించారని, అలాంటి వ్యక్తిని ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులతో గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని కార్పొరేషన్లు మన రాష్ట్రంలో పెట్టారన్నారు. మండల ఇన్‌చార్జి రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, సర్పంచ్ మిండాల మంగమ్మ, ఎంపీటీసీ కసిబిసి నాగరాజు, పిచ్చాల కాశిరెడ్డి, పిచ్చాల రామిరెడ్డి, రామగిరి హుస్సేన్, యండూరి గురవయ్య, సయ్యద్ సైరాబాను, ఐలూరి శ్రీనివాసరెడ్డి, యబ్బిలి యర్రయ్య యాదవ్, గుమ్మా కృష్ణమూర్తి యాదవ్, వెన్నపూస చెంచిరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, ముడమంచు కృష్ణమూర్తి, పాతకోట కోటిరెడ్డి, కాలూరి రమణయ్య, మంచికంటి రామిరెడ్డి, గోనె జాకోబు, డోలా చంద్రా, గురుమూర్తి, దాసరి బాబు, వినుకొండ సుధాకర్, ఎస్ఏపీ శ్రీనివాసులు, షేక్ గఫార్, పులిమి శివ, మల్లెల రామిరెడ్డి పాల్గొన్నారు.



కార్యకర్తల కేరింతల నడుమ బూచేపల్లి

కొణిజేడులో డోలాకి చుక్కెదురు

- స్వామి ముందు రెండు వర్గాల ఘర్షణ
- ప్రచారాన్ని బహిష్కరించిన రెండో వర్గం
- ఎమ్మెల్యే స్వామికి వ్యతిరేకంగా నినాదాలు

టంగుటూరు: మండలంలోని కొణిజేడు గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డోలా బాల వీరాంజనేయ స్వామికి చుక్కెదురైంది. గ్రామంలో ఎమ్మెల్యే స్వామి గురువారం ప్రచారానికి వచ్చాడు. అయితే ఆయన సమక్షంలోనే గ్రామంలోని రెండు వర్గాలు గొడవకు దిగారు. తొలుత గ్రామంలోని ఎస్సీ కాలనీకి చేరుకున్న స్వామికి రామా గోపి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం రెండో వర్గం రామా నరేంద్ర పూలమాలు వేసేందుకు ప్రయత్నించగా గోపి అడ్డుకున్నాడు. దీంతో రెండు వర్గాల మధ్య గంట పాటు ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సమయంలో స్వామి రెండు వర్గాలను సర్దిచెప్పకుండా చూస్తూ ఉండిపోయాడు. రామా నరేంద్ర వర్గం పార్టీకి తామే నిజమైన కార్యకర్తలమని, టీడీపీ ప్రభుత్వ సమయంలో గ్రావెల్‌తరలించిన వ్యక్తిని మద్దతు పలుకుతారా అంటూ ఎమ్మెల్యే స్వామిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో నరేంద్ర వర్గం ప్రచారాన్ని బహిష్కరించి స్వామికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం





తిమ్మారెడ్డిపల్లిలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్

పదవిలో ఉండగా స్వగ్రామం తిమ్మారెడ్డిపల్లి అభివృద్ధిని గాలికొదిలేసిన 'ఉగ్ర'

- డాక్టర్ అయి ఉండి కనీసం పీహెచ్‌సీ ఏర్పాటుకూ ప్రయత్నించకపోవడంపై విమర్శలు
- చంద్రబాబు చెప్పే సూపర్ సిక్స్ హామీలను జనం నమ్మడం లేదని సొంత మేనిఫెస్టో
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తిమ్మారెడ్డిపల్లి అభివృద్ధికి చర్యలు
- రూ.85 లక్షలతో గ్రామ సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు

అబద్ధాల ఉగ్రవాదీ.. నిన్నెలా నమ్మేది?

పదవీ వ్యామోహంతో పరితపిస్తున్న కనిగిరి టీడీపీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి నాలుకపై అబద్ధాలు తాండవ నృత్యం చేస్తున్నాయి. జనాన్ని నమ్మించేందుకు అబద్ధపు హామీలు గుప్పించడంలో తన బాస్ చంద్రబాబునే ఉగ్ర మించిపోయారనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. వాస్తవానికి ఉగ్ర నరసింహారెడ్డి తీరు చూస్తే రంగులు మార్చే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుంది.! వైఎస్సార్ ప్రోత్సాహంతో కనిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన 'ఉగ్ర'.. వైఎస్సార్ మరణానంతరం జూలు విదిల్చి అసలు నైజాన్ని బయటపెట్టారు. వైఎస్ జగన్ వెంట నడుస్తున్నారన్న అక్కసుతో వైఎస్సార్ సానుభూతిపరులను, వైఎస్సార్ సీపీ శ్రేణులను, సొంత సామాజికవర్గానికి చెందిన నేతలను అధికార దండం ప్రయోగించి ఇబ్బంది పెట్టేందుకు ఏమాత్రం సంకోచించలేదు. అప్పటి నుంచే చంద్రబాబుతో అంటకాగుతున్న ఈ 'డాక్టర్'.. సమస్యలతో సతమతమవుతున్న స్వగ్రామానికి 'వైద్యం' చేయాలన్న సంగతినే మరిచారు. ఇప్పుడు కనిగిరి టీడీపీ అభ్యర్థిగా గెలిపిస్తే 'అభివృద్ధి సర్జరీ' చేస్తానని 'ఉగ్ర' గుప్పిస్తున్న హామీలు ప్రజల మెదళ్లలో ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

సాక్షి ప్రతినిధి, ఒంగోలు:

కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి.. డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వగ్రామం. 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన ఏనాడూ స్వగ్రామాన్ని అభివృద్ధి చేయడం దృష్టి సారించలేదు. తన తల్లి ముక్కు రత్తమ్మ జెడ్పీటీసీ సభ్యురాలిగా పనిచేసిన సమయంలోనూ సొంతూరిపై కాస్తయినా మమకారం చూపలేదు. ప్రస్తుతం కనిగిరి టీడీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆయన ఎలాగైనా గెలుపొందాలని నోటికొచ్చిన హామీలిచ్చేయడం చూసి జనం నోరెళ్లబెడుతున్నారు. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు కాలికి బలపం కట్టుకుని సూపర్ సిక్స్ అంటూ గుప్పిస్తున్న హామీలను ప్రజలు నమ్మకపోవడం వల్లే ఉగ్ర సొంత మేనిఫెస్టోను ప్రచారం చేస్తున్నారని రాజకీయ విమర్శకులు అభిప్రాయ పడుతున్నారు.

గుంటూరులో వైద్యం.. సొంతూరిలో చోద్యం

'నేను అధికారం కోసం పాకులాడటం లేదు. ప్రజాసేవకే రాజకీయంలో ఉన్నా' అని బాకా ఊదుతున్న ఉగ్రనరసింహారెడ్డి 'కార్పొరేట్' బుద్ధిని ప్రదర్శించారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. గుంటూరు నగరంలో కార్పొరేట్ వైద్యశాలలు నిర్వహిస్తున్న డాక్టర్ ఉగ్రకు వైద్యం విలువ తెలిసినా స్వగ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చిరు ప్రయత్నం కూడా చేయకపోవడమే అందుకు కారణం. సామాజిక బాధ్యతగా ఏడాదికి ఒకసారైనా ఉగ్ర తన స్వగ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తారని ఆశించిన జనానికి భంగపాటు తప్పలేదు. పెదకాకానిలోని శంకర నేత్రాలయ డాక్టర్లు ఉచితంగా చేసే కంటి ఆపరేషన్లను తాను చేయిస్తున్నట్లుగా ఉగ్ర ప్రచారం చేసుకోవడాన్ని గ్రామస్తులు తప్పుబడుతున్నారు.

ఉగ్ర 'పాంచ్'పై ప్రజల 'పంచ్'

ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు ఉగ్రనరసింహారెడ్డి స్థాయి మరిచి హామీలు గుప్పిస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఉగ్ర చెబుతున్న ఐదు హామీలు ఆయన స్థాయిలో సాధ్యపడేవి కావని సామాన్య ప్రజలు సైతం స్వయంగా విశ్లేషించుకుంటున్నారు. 'వివిధ దశల్లో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు వాటర్ గ్రిడ్ పనులు, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుపై ఉగ్ర ప్రత్యేకంగా కృషి చేసేదేముంది? రూ.130 కోట్లతో సాగుతున్న కనిగిరి సమగ్ర మంచినీటి పథకం పూర్తి కాగానే ట్రిపుల్ ఐటీ వస్తుంది. ఇకపోతే నిమ్జ్, నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు కేంద్ర పరిధిలోనివి. అవి కూడా మధ్యలో ఉన్నాయి' అని కనిగిరి ప్రాంత ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

నాడు

ఉగ్ర సొంతూరు తిమ్మారెడ్డిపల్లిలో కనీస మౌలిక వసతులు లేవు. తాగునీటి సంగతి దేవుడెరుగు వాడుక నీటికీ గ్రామస్తులు నానా తిప్పలు పడిన పరిస్థితి. పైప్ లైన్, ఇంటింటికీ కుళాయి అనే మాటే లేదు. జ్వరం వస్తే నాడి పట్టి చూసేందుకు వైద్య కేంద్రం కూడా లేదు. వైద్యం కోసం వేములపాడు, కనిగిరి పట్టణానికి వెళ్లాల్సిన దుస్థితి. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పంచాయతీ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలన్న ఆలోచన కూడా చేయలేదని గ్రామ ప్రజలే బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

నేడు

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు పరిపాలన చేరువైంది. సుమారు రూ.85 లక్షలు ఖర్చు చేసి రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, గ్రామ సచివాలయ శాశ్వత భవనాలు నిర్మించారు. హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభానికి సిద్ధంగా ఉండగా, సచివాలయ భవనం నిర్మాణం చివరి దశకు వచ్చింది. ఆరోగ్య సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది తాత్కాలిక భవనాల్లో ఉంటూనే గ్రామ ప్రజలకు సేవలందిస్తుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో తిమ్మారెడ్డిపల్లిలో సుమారు 215 మందికి పింఛను వస్తుండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 320 మంది లబ్ధి పొందుతున్నారు.

జన గళం

బీసీ సబ్‌ప్లాన్ ఓ ఎన్నికల స్టంట్



బీసీలకు రక్షణ చట్టం, బీసీ సబ్‌ప్లాన్ చంద్రబాబు ఎన్నికల స్టంట్ మాత్రమే. ఆయన బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తారు. ఎన్నికలప్పుడే బాబుకు బీసీలు గుర్తొస్తారు. పదవులు, పథకాల విషయంలో బీసీలు గుర్తుకు రారు. నేడు ఎన్నికలవేళ బీసీల రక్షణకు చట్టం తెచ్చి భద్రత కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదం. అధికారంలో ఉండగా బాబు చేసిన మోసాన్ని ఎలా మరిచిపోగలం. జీతం పెంచాలని కోరిన నాయీబ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానని బహిరంగంగా బెదిరించిన చంద్రబాబును ఎలా నమ్మాలి? ప్రకాశం జిల్లాల్లో ఒక్క సీటైనా బీసీలకు కేటాయించారా? ఇది బీసీలకు చేసిన ద్రోహం కాదా? చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారు.

– ఓగూరి ఏడుకొండలు, మత్స్యకార బెస్త సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

టీడీపీ మేనిఫెస్టో ఓ మాయ



2014లో టీడీపీ 606 హామీలతో మేనిఫెస్టో ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక ఒక్కటీ నెరవేర్చలేదు. రాష్ట్ర బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఇచ్చిన హామీలకు నిధులెలా తెస్తారో చెబితే బాగుండేది. బాబు చెప్పినవన్నీ అమలు చేయాలంటే రూ.1.70 లక్షల కోట్లు అవసరమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అంటే బాబు మళ్లీ మోసం చేయడానికే సిద్ధమయ్యారు. అందుకే టీడీపీని జనం నమ్మే పరిస్థితి లేదు. 2014లో దివ్యాంగులను పింఛను విషయంలో బాబు మోసం చేశారు. ఇప్పుడు రూ.6 వేలు ఇస్తానంటే నమ్ముతామా.

– ఎం.రంగయ్య, దివ్యాంగుడు, మార్కాపురం

ఓటర్ నం.1 నాగలక్ష్మీబాయి



యర్రగొండపాలెం: జిల్లాలో మొదటి ఓటరుగా యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన జండావత్ నాగలక్ష్మీబాయి స్థానం సంపాదించుకున్నారు. జిల్లాలో నియోజకవర్గాలు యర్రగొండపాలెం(102) నుంచి ప్రారంభమవుతాయి. యర్రగొండపాలెం మండలంలోని పాలుట్ల గిరిజనగూడెంలో మొదటి బూత్ ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచే ఓటరు జాబితా కూడా ప్రారంభమవుతుంది.

అప్పట్లో చాపర్.. ఇప్పుడు కమాండర్



నల్లమల అరణ్యంలో పాలుట్ల వెళ్లే మార్గం

యర్రగొండపాలెం: దట్టమైన నల్లమల అభయారణ్యంలో ఉన్న పాలుట్ల గిరిజన గూడెం మావోయిస్టు ప్రభావిత ప్రాంతం. మైదాన ప్రాంతం నుంచి పాలుట్ల చేరుకోవడానికి సరైన రోడ్డు మార్గం లేదు. మొనదేలిన బండ రాళ్లతో కూడిన దారిలోనే అక్కడికి చేరుకోవాలి. పోలింగ్ ముగిసిన తర్వాత రాత్రి వేళ అడవిలో ప్రయాణించడం ప్రమాదకరం కావడంతో 1999లో అప్పటి ప్రభుత్వం హెలికాప్టర్ కేటాయించింది. ఎన్నికల సామగ్రితోపాటు సిబ్బందిని హెలికాప్టర్‌లో పాలుట్ల తీసుకెళ్లి పోలింగ్ నిర్వహించారు. ఆ తర్వాత ఎన్నికల నుంచి పాలుట్ల వెళ్లేందుకు ప్రత్యేక కమాండర్ జీపులను వినియోగిస్తున్నారు.

కనిగిరి రూరల్: కనిగిరి పేరు వినగానే గుర్తుకొచ్చేది ఫ్లోరోసిస్, కిడ్నీ బాధితులు.. సమస్య శాశ్వత పరిష్కారానికి ఇక్కడి ప్రజలు కోరుకున్నది సురక్షిత తాగునీరు, మెరుగైన వైద్యం. ఈ రెండింటినీ అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేయడంపై నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతోపాటు ప్రధాన రహదారులు, హైవే రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేయడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రధానమైన తాగునీటి పథకం పనుల్లో పురోగతి కనిపిస్తోంది. కనిగిరిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారడం, సచివాలయ వ్యవస్థతో పాలన చేరువ కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కనిగిరి ఖిల్లాపై సంక్షేమ బావుటా



నాడు- నేడుతో కొత్త రూపు సంతరించుకున్న పీసీపల్లి మండలం పెద వరిమగుడు స్కూల్



కనిగిరి మండలం బల్లిపల్లిలో రైతు భరోసా కేంద్రం(ఫైల్)

తాగునీటి శుద్ధి.. ఫ్లోరైడ్ విముక్తి దిశగా సీఎం వైఎస్ జగన్ కృషి

- రూ.369 కోట్లతో కనిగిరిలో పలు అభివృద్ధి పనులు
- రూ.530 కోట్లతో రెండు మంచినీటి పథకాల పనుల్లో పురోగతి
- రూ.118 కోట్లతో శరవేగంగా ఓవీ రోడ్డు నిర్మాణం
- రూ.430 కోట్లతో సాగుతున్న ఎన్‌హెచ్(ఓ) రోడ్డు పనులు
- సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లకు ప్రత్యేక భవనాలు
- రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారిన కనిగిరి పట్టణం





సీఎస్ పురం మండలం రెడ్డిగారిపల్లిలో సచివాలయం

నియోజకవర్గ ముఖ చిత్రం

మండలాలు	6
పంచాయతీలు	135
మున్సిపాలిటీ	కనిగిరి
జనాభా	3,44,920
పురుషులు	1,77,088
స్త్రీలు	1,67,832
మొత్తం ఓటర్లు	2,38,851
పురుషులు	1,20,753
స్త్రీలు	1,18,085
ఇతరులు	13
పోలింగ్ బూత్‌లు	297

రూ.530 కోట్లతో మంచి నీటి పథకాలు

ఫ్లోరైడ్ పీడ నుంచి కనిగిరి నియోజకవర్గ ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపారు. అందులో భాగంగా ఏఐఐబీ కింద కనిగిరి పట్టణానికి రూ.130 కోట్లతో సమగ్ర రక్షిత మంచినీటి పథకం మంజూరు చేశారు. కనిగిరి ఆరు మండలాల్లోని ప్రజలకు సాగర్ జలాలు అందించే వాటర్ గ్రిడ్ పథకానికి రూ.400 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులు పురోగతిలో ఉన్నాయి.

శరవేగంగా రహదారుల నిర్మాణం

- ఉళ్లపాలెం నుంచి వేములపాడు వరకు 55 కి.మీ మేర డబుల్ రోడ్డుకు రూ.100.27 కోట్లు కేటాయించగా, నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.
- రూ.18 కోట్లతో (సీఆర్ఎఫ్ గ్రాంట్) సెంట్రల్ రోడ్ ఫండ్ కింద సింగరాయకొండలోని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం నుంచి కనిగిరి వరకు వివిధ ప్రాంతాల్లో సుమారు 18 కి.మీ మేర రోడ్డు అభివృద్ధి పనులు చేస్తున్నారు. కనిగిరి, పీసీపల్లి మండలాల్లోని శతాబ్దాలకాలం నాటి రెండు మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చుతూ నిధులు మంజూరు చేశారు.
- కనిగిరి నుంచి కలగట్ల రోడ్డు రూ.11 కోట్లతో, లింగన్నపాలెం నుంచి మాలకొండ రోడ్డు రూ.5 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభించనున్నారు.
- సీఎస్ పురం నుంచి మాలకొండ వరకు సుమారు 62 కి.మీ మేర రోడ్డును రూ 430 కోట్లతో ఎన్‌హెచ్(ఓ)లో నిర్మిస్తున్నారు.
- పంచాయతీరాజ్ శాఖలోని పీఐ(యు) ప్రాజెక్టు కింద 62 తారురోడ్ల అభివృద్ధికి రూ.99 కోట్లు ఖర్చు చేశారు.
- గ్రామాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.8 కోట్లు ఖర్చు చేసింది.

కనిగిరి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు

పథకం పేరు	లబ్ధిదారులు	లబ్ధి (రూ.కోట్లలో)
అమ్మఒడి	31490	113.11
విద్యాదీవెన	1272	53.99
వసతి దీవెన	9679	44.96
రైతు భరోసా	36977	136.48
ఉచిత పంటల బీమా	16097	77.76
సున్న వడ్డీ పంట రుణాలు(రైతులకు)	1716	5.10
ఇన్‌పుట్ సబ్సిడీ	21097	20.53
వైఎస్సార్ పెన్షన్ కానుక	38773	338.69
వైఎస్సార్ చేయూత	13624	72.45
వైఎస్సార్ ఆసరా	70981	104.15
సున్నా వడ్డీ డ్వాక్రా	38967	19.04
ఆరోగ్య శ్రీ	18803	22.99
ఆరోగ్య ఆసరా	1872	1.51
హౌసింగ్	2851	24.47
వైఎస్ఆర్ బీమా	518	6.96
వాహన మిత్ర	1417	4.20
నేతన్న నేస్తం	348	2.87
చేదోడు	2067	5.81
కాపు నేస్తం	1533	8.59
ఈబీసీ నేస్తం	4755	14.34
జగన్న తోడు	3765	4.30
కళ్యాణమస్తు షాదీతోఫా	97	77.30 లక్షలు
మత్స్యకార భరోసా	9	1.90 లక్షలు
నాన్ డీబీటీ		
జగనన్న ఇళ్ల స్థలాలు	5,718	39.19
విద్యా కనుక	61514	21.10
ట్యాబ్ బైజూస్ కంటెంట్	4245	9.01
జగనన్న తోడు	4,869	9.55
జగన్న గోరుముద్ద	--	20.42
వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ	13,775	13.23
కంటి వెలుగు	1,450	3.03
ఇంటింటికీ రేషన్	1,26,135	256.40
డీబీటీ+నాన్ డీబీటీ మొత్తం	రూ.1,460.623 కోట్లు	

సరికొత్తగా సర్కారు బడులు

ప్రభుత్వ పాఠశాలలు 10 రకాల మౌలిక వసతులు, అధునాతన సౌకర్యాలతో సరికొత్తగా దర్శనమిస్తున్నాయి. నియోజకవర్గంలో 458 పాఠశాలలు ఉండగా నాడు–నేడు మొదటి విడతలో 154 స్కూళ్లను రూ.18.51 కోట్లతో అభివృద్ధి చేశారు. రెండో విడతలో 144 పాఠశాలలను రూ 17.46 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. రెండో విడత పనుల్లో కొన్ని పూర్తి కావాల్సి ఉందని పీఎంసీ కమిటీలు పేర్కొన్నాయి.



పీసీపల్లి : పెద వరిమగుడు స్కూల్లో విద్యార్థులకు డిజిటల్ బోధన



పందువ గండి రిజర్వాయర్ గేట్ల అభివృద్ధి



రేగుచట్లపల్లి వద్ద మోపాడు ప్రధాన కాలువ

మైనర్ ఇరిగేషన్‌పై మరింత శ్రద్ధ

నియోజకవర్గంలోని సుమారు రూ.18.85 కోట్లతో చిన్న సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చెరువులకు కట్టలు వేయడంతోపాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టారు. మొత్తం 64 పనులకుగాను రూ.63 కోట్లు కేటాయించారు. మోపాడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధునీకరణకు ప్రభుత్వం రూ.28 కోట్ల జైకా నిధులు మంజూరు చేయగా పనులు పూర్తి కావాల్సి ఉంది.

నియోజకవర్గ అభివృద్ధి ఇలా..

కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. గతంలో ఏ ప్రభుత్వం కేటాయించనన్ని నిధులు గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయడంతో కనిగిరి ఖిల్లాపై సంక్షేమ బావుటా ఎగురుతోంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 93 గ్రామ/వార్డు సచివాలయ భవనాలను రూ.36.60 కోట్లతో నిర్మించారు. 93 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రూ.20.27 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. 86 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ.15 కోట్లు వెచ్చించారు. వీటిలో మూడొంతులకు పైగా భవనాలు నిర్మాణం పూర్తి చేసుకోగా, ఆయా శాఖల సిబ్బంది సేవలందిస్తున్నారు. రూ 61.33 లక్షలతో నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ రైతులకు అందుబాటులోకి వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న కాలనీల్లోని 6,602 గృహాలు మంజూరు చేయగా 4,200 గృహాల నిర్మాణానికి రూ.118 కోట్ల ఖర్చు చేశారు. కనిగిరి మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు రూ.18 కోట్లు కేటాయించి పనులు చేపట్టారు.



వెలిగండ్ల మండలం కొట్టాలపల్లిలో హెల్త్ క్లినిక్

చిత్రం సాక్షిగా

మార్కాపురం టౌన్: 105 ఏళ్ల చరిత్ర కలిగిన మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పింది. స్వర్ణోత్సవ సంబరాలు పూర్తి చేసుకున్న ఈ పాఠశాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు కింద భారీగా నిధులు మంజూరు చేసింది. రూ.3.88 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. నాడు–నేడు ఫేజ్–1లో 1.45 కోట్లతో టాయిలెట్స్, తరగతి గదుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ, విద్యార్థులకు బెంచ్‌లు, గ్రీన్‌బోర్డులు ఏర్పాటు చేశారు. ఫేజ్ 2లో రూ.2.40 కోట్లతో 20 అదనపు తరగతి గదులు నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటికే 18 గదుల నిర్మాణ పనులు ప్రారంభించి, 14 గదులకు శ్లాబ్ వేశారు. గతంలో కంపు కొట్టే బాత్‌రూములు, చీకటి గదుల్లో విద్యార్థుల చదువులు ఉండేవి. నేడు డిజిటల్ క్లాసురూములు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లు ఏర్పాటయ్యాయి.

రూ.3.88 కోట్లతో మార్కాపురం జెడ్పీ హైస్కూల్ అభివృద్ధి


నూరేళ్ల బడికి నూతన సొబగులు



మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల



నాడు పాఠశాలలో స్టోర్ రూమ్‌లా ఓ తరగతి గది



నేడు తరగతి గదిలో నూతన గ్రీన్‌బోర్డు, కొత్త బెంచ్‌లు



అధ్వాన స్థితిలో టాయిలెట్



నూతనంగా నిర్మించిన టాయిలెట్లు